క్రీడాకారులకు అపూర్వ అవకాశం

- ఆడుదాం ఆంధ్రా క్రీడలు ప్రారంభం
- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

పెనమలూరు: రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అపూర్వ అవకాశం 'ఆడుదాం ఆంధ్రా' అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని క్రీడాకారుల కోసం ఆడుదాం ఆంధ్రా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడారంగాన్ని ప్రోత్సహించి ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులకు అవకాశాలు కల్పించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. ప్రతీ క్రీడాకారుడు ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొని సత్తాచాటాలన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం పార్థసారథి పలు క్రీడల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజు, తాడిగడప కమిషనర్ ఎస్.ప్రకాశరావు, వీఆర్ సిద్ధార్థ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ.రత్నప్రసాద్, కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరీ, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, నేతలు చాంద్‌బాషా, సిద్దిఖ్, గద్దల రాజా, పి.కిషోర్, పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ప్రభుత్వం

రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. పెనమలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఆమె ప్రారంభించారు. పద్మావతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా పోటీలు క్రీడాకారులకు మంచి వేదిక అని ప్రతీ ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగ క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెనమలూరు సర్పంచి లింగాల భాస్కరరావు, ఎంపీడీఓ సునీతాశర్మ, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఎంఈఓలు శేషగిరిరావు, కనకమహాలక్ష్మి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజ్, ఏఎంసీ డైరెక్టర్ కొడాలి సుష్మా, ఏఓ లోయ శివశంకర్‌రావు, ఈవోపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, క్రీడాకారులు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను బాపులపాడు జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామ సచివాలయాల స్థాయిలో ఉత్సాహంగా ఆటలపోటీలు జరిగాయి. రాష్ట్రంలో 47 రోజుల పాటు జరిగే క్రీడోత్సవాల్లో లక్షలాది మంది యువత పాల్గొనడంతో పాటుగా ప్రభుత్వం రూ.12 కోట్లు ప్రైజ్ మనీగా ఇవ్వడం గతంలో ఎన్నడూ జరగలేదని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ చెప్పారు. జేసీఎస్ మండల ఇన్‌ఛార్జి ఆవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచి సరిపల్లి కమలాభాయి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీలు గన్నవరం ప్రాంతంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.గౌసాని లాంఛనంగా ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా పతాకాన్ని తహసీల్దార్ సీహెచ్ నరసింహారావు ఎగురవేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా మస్కట్‌ను ఎంపీపీ రవి ఆవిష్కరించి క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. గ్రామ సర్పంచ్‌లు నిడమర్తి సౌజన్య, గోగులమూడి విజయలక్ష్మి, ఎంపీడీఓ సత్యకుమార్, ఈఓపీఆర్డీ పి.వెంకటేశ్వరమ్మ, ఎంఈఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే దావాజిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ రవి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్‌లు బడుగు బాలమ్మ, దొక్కు వెంకన్నబాబు, మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం రూరల్‌లో..

గన్నవరం రూరల్: మండలంలోని ముస్తాబాద, సూరంపల్లి, గొల్లనపల్లి, వీరపనేనిగూడెం జెడ్పీ హైస్కూల్‌ల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సూరంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ ఆటల పోటీల వల్ల ఆరోగ్యంతో పాటు క్రీడాస్ఫూర్తి అలవడుతుందని చెప్పారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, మాదలవారిగూడెం సర్పంచి బి.లక్ష్మీప్రసన్న, పంచాయతీ కార్యదర్శి కోట సురేష్‌బాబు పాల్గొన్నారు. ముస్తాబాద జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఆటల పోటీలను సర్పంచి వేము రాధాకృష్ణ ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు గూటాల భాగ్యరాజ్, షేక్ మున్ని, పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు. గొల్లనపల్లిలో జరిగిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో హెచ్‌ఎం కేఎస్ జగదీశ్వరరావు, పడమట సురేష్, పంచాయతీ కార్యదర్శులు మారుతీ ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు. వీరపనేనిగూడెంలో జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో ఉపసర్పంచి బండి నాగసాంబిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

నున్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో..



కానూరులో క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

నున్న(విజయవాడరూరల్): నున్న జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా పోటీలను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వమే సమకూర్చుతుందని చెప్పారు. ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలని కోరారు. జీఎస్‌డబ్ల్యూ, డీఈఏ ఎల్‌డీఓ కె.అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభను కనబర్చి ఉన్నతస్థాయి క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఎంపీడీఓ బి.భార్గవి, గ్రామ సర్పంచి కాటూరి సరళ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, ఉపసర్పంచి బ్రహ్మానందరెడ్డి, హైస్కూల్ హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, పీఈటీ వర్మ, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో..

ఉయ్యూరు: ఉయ్యూరు జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసా బేగం, కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కాటూరు రోడ్డులో పోటీలను చైర్మన్‌తో కలిసి కౌన్సిలర్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జంపాన పూర్ణిమ ప్రారంభించారు. మూడో వార్డులో ఆ వార్డు కౌన్సిలర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు తెనాలి పద్మావతి ప్రారంభించారు. ఉయ్యూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహంగా మొదలయ్యాయి.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: మండలంలోని 16 గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఉంగుటూరు, పొట్టిపాడు గ్రామాల్లో జరిగిన ఆటల పోటీలను ఎంపీపీ సరోజిని ప్రారంభించారు. తేలప్రోలు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పోటీలను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు, ఈఓపీఆర్డీ అమీర్‌బాషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడు: పునాదిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కంకిపాడు మూడు సచివాలయాల స్థాయిలో పోటీలను జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీఓ రాజు, ఎంపీడీఓ పి.అనూష, సర్పంచి ఎం.విజయకుమారి, వైస్ ఎంపీపీ కె.ప్రకాష్, ఎంఈఓ కేఎస్‌వీ ప్రసాద్, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు. మండలంలోని గొడవర్రు, నెప్పల్లి గ్రామాల్లోని పోటీలను సర్పంచ్‌లు కలకోట రాధిక, బాయిరెడ్డి నాగరాజు, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి ప్రారంభించారు.

నిడమానూరులో..

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎంపీటీసీ సభ్యులు శేఖర్, రసూల్, విష్ణు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



గన్నవరంలో ఆడుదాం ఆంధ్రా పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్



ఉయ్యూరులో పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ



పెనమలూరులో క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న కేడీసీసీబీ చైర్‌పర్సన్ పద్మావతి



బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గన్నవరంలో ఆడుదాం ఆంధ్రా చిహ్నాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రవి



పునాదిపాడులో కబడ్డీలో తలపడుతున్న మహిళలు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు,



నున్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

క్లుప్తంగా

రానున్న రోజుల్లో సివిల్ రంగానికి ప్రాధాన్యం



పెనమలూరు: రానున్న రోజుల్లో సివిల్ ఇంజినీరింగ్ రంగానికి దేశంలో అత్యంత ప్రాధాన్యత ఏర్పడుతుందని చెన్నై ల్యాండ్ సర్వే ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఎంఆర్ దినేష్ అన్నారు. కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఐదు రోజుల పాటు జరగనున్న ల్యాండ్ సర్వే యూజింగ్ టోటల్ స్టేషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ సివిల్ విభాగం ఆధ్వర్యంలో దేశంలో రోడ్లు, భవన నిర్మాణం అత్యంత సాంకేతికంగా జరుగుతున్నాయని తెలిపారు. దీని కారణంగా దేశం అభివృద్ధి బాటలో పయనిస్తోందని వివరించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు సామర్థ్యం కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ వి.జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపులిపాకలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



పెనమలూరు: పెదపులిపాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ రాజరాజేశ్వరీ సమేత విజయసుందరేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిర పూర్ణమ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి విశేషంగా అలంకరించారు. అనంతరం భక్తులు కుంకుమార్చన చేశారు. శ్రీ వాసుదేవానందగిరి స్వామీజీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అభయాంజనేయ సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 200 మంది భక్తులకు దాత మిక్కిలినేని ఈశ్వరరావు సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ పాలక మండలి చైర్మన్ నెరుసు భూషణం, ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి



హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలోని షిర్డీ సాయిబాబా మందిరంలో దత్త జయంతి పర్వదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వీరవల్లి బ్రాంచ్ మేనేజర్ అన్నపనేని మాధవి, రవీంద్ర దంపతుల చేతుల మీదగా దత్తాత్రేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అష్టోత్తర సహస్ర పుష్పార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యుడు కోడెబోయిన బాబి, రావి ఈశ్వర్, లంక పద్మశ్రీ, ఆదిలక్ష్మి, నాగమణి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చినకంచిలో..

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలోని చినకంచిలో దత్తాత్రేయస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపల్లి దత్తాత్రేయ అవిర్యాజీ చండీహోమం నిర్వహించారు.

అభినయ కళా సరస్వతి సినీ నటి సావిత్రి

విజయవాడకల్చరల్: అభినయ కళా సరస్వతి మహానటి సావిత్రి అని ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి అన్నారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో మంగళవారం సావిత్రి వర్ధంతి, మహానటి సావిత్రి సంఘటనా సామ్రాట్ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ బహుముఖ ప్రతిభాశాలి సావిత్రిగా అభివర్ణించారు. కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ సావిత్రి ఆశయ సాధన కోసం సంస్థ కృషి చేస్తోందన్నారు. ప్రతి ఏటా సావిత్రి జయంతి సందర్భంగా ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. 2023వ సంవత్సరానికి గానూ ఈవెంట్ అధినేత శ్రీ సత్యకు మహానటి సావిత్రి సంఘటనా ఈవెంట్ సామ్రాట్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్రవేత్త ప్రసూనా రామన్, రంగస్థల నటుడు కొప్పుల ఆనంద్, రమణ, చావా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సినీ సంగీత విభావరి కార్యక్రమంలో భాగంగా సుధాశ్రీనివాస్, శ్రీసత్య రూపశ్రీ, సునీల్ తదితరులు పలు తెలుగు, హిందీ చిత్రగీతాలను ఆలపించారు.

జాప్యం లేకుండా ధాన్యం విక్రయించాలి

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

పెనమలూరు: రైతులు జాప్యం లేకుండా వెంటనే వారు పండించిన ధాన్యం అమ్మి ప్రభుత్వం నుంచి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సూచించారు. కానూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సమస్యలు అధిగమించి రైతుల నుంచి ఇప్పటి వరకు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసిందన్నారు. దీనికి గానూ రూ. 240 కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం సొమ్ము జమ చేసిందని తెలిపారు. ఇంకా 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు నుంచి కొనుగోలు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ విషయమై అధికారులు తనకు వివరాలు తెలుపుతూ ధాన్యం అమ్మకం విషయంలో రైతులు ముందుకు రాకుండా కుప్పలు వేశారని తెలిపారన్నారు. అయితే రైతులు చివరివరకు ఉండి ఒకే సారి నూర్పిళ్లు చేసి ధాన్యం అమ్మకాలు చేస్తే సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. రైతులు తర్వగా ధాన్యం అమ్మకాలు చేస్తే నష్టం జరగదన్నారు. రైతు సోదరులు వాస్తవ పరిస్థితిలు గుర్తించి సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిబ్రవరి నెల దాటితే ధాన్యం కొనుగోలులో సమస్యలు వస్తాయని తెలిపారు. గత అనుభవం దృష్టిలో ఉంచుకొని రైతులు కుప్పలు నూర్చి గిట్టుబాటు ధర పొందాలని చెప్పారు. ధాన్యం అమ్మకాలు ఆలస్యమైతే సొమ్ము చెల్లింపులో కూడా జాప్యం జరిగే అవకాశం ఉన్నందున రైతులు తన సూచనను పరిగణలోకి తీసుకుని ధాన్యం అమ్మకాలు చేయాలని పేర్కొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్ల పరిశీలన

కంకిపాడు: ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు సమర్థంగా తీసుకోవాలని గన్నవరం డీఎస్పీ ఆర్ జె.జయసూర్య ఆదేశించారు. కంకిపాడు పట్టణంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ నెల 28న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపుపై సిబ్బందితో సమీక్ష జరిపారు. తొలుత బస్టాండు సెంటర్, సింహాలబొమ్మ కూడలి, రైతుబజారు సెంటర్, పునాదిపాడు అండర్‌పాస్, కంకిపాడు అండర్‌పాస్ ప్రాంతాలను పరిశీలించారు. ఉయ్యూరు వైపు నుంచి వచ్చే వాహనాలను మళ్లించడం, పార్కింగ్ చేయడంపై అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలను కూడా సమర్థంగా మళ్లించాలని, ట్రాఫిక్‌కు, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. కంకిపాడు సీఐ వీ శ్రీనివాసరావు, ఎస్ఐ కే సుధాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎంపీపీ రాజ్యలక్ష్మి

కంకిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. కంకిపాడు సచివాలయం-3 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ రాజ్యలక్ష్మి, బాకీ బాబు ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి, సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నే సీఎం అవ్వాలని పేర్కొన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ధైర్యంగా తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కోనా కిషోర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు తంబాబత్తుల ఓంకారం, ఈఓ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలి



కంకిపాడులో మాట్లాడుతున్న క్రిస్టియన్ మైనార్టీ సెల్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు జయరాజు

కంకిపాడు: కంకిపాడులో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు పెనమలూరు నియోజకవర్గంలోని పెనమలూరు, కంకిపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిన ఆవశ్యకతపై దళితులు, దళిత క్రైస్తవులు, మైనార్టీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంకిపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన సంక్షేమాన్ని వివరించి, చైతన్యం నింపేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టారని పేర్కొన్నారు. బస్సుయాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొప్పుల సీతారామయ్య, సంయుక్త కార్యదర్శి పసుమర్తి జాకబ్, కందలంపాడు సర్పంచి బాయిరెడ్డి నాగరాజు, అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, నెప్పల్లి మాజీ సర్పంచి కొణతం గిరిధర్, గుజ్జుల కోటేశ్వరరావు, ఏపీ చర్మకార సేవాసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిమెట్ల సురేష్‌బాబు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వంగవీటి రంగా

ఉయ్యూరు: పేదల పక్షపాతి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. దివంగత నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం కాపుల రామాలయం సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్థసారథి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు వడుపు గంగాభవాని, ఊర శ్రీవాణి, రంగా అభిమానులు వడుపు కార్తీక్, వంగవీటి శ్రీనివాసప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో..

కంకిపాడు: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కంకిపాడు బస్టాండు సెంటరులో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రంగా విగ్రహానికి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధూళిపూడి కృష్ణకిషోర్, సీహెచ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, ఎంపీటీసీ సభ్యుడు కోనా కిషోర్, నేతలు తంబాబత్తుల ఓంకారం, రమేష్, ఎం.చిన్నమ్ములు తదితరులు పాల్గొన్నారు.

కొప్పురాజు సురేష్ ఆధ్వర్యంలో కంకిపాడు నుంచి మాదాసువారిపాలెం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

విజయవాడరూరల్‌లో..

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. రామవరప్పాడు కాల్వగట్టు ప్రాంతంలో పీఎస్ఆర్ కాలనీ ఫ్రెండ్స్ ఆధ్వర్యాన రంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఉయ్యూరులో వంగవీటి రంగా విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

పోరంకిలో..

పెనమలూరు: పోరంకిలో వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాఘవరావు మాట్లాడుతూ వంగవీటి రంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆయన మరణం తీరని లోటు అని తెలిపారు. కార్యక్రమంలో వీర్ల సాయి, వంగూరు మురళి, వై.కొండలరావు, వి.ఆంజనేయులు, ఆకునూరు సుబ్బారావు పాల్గొన్నారు.

బాపులపాడులో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలోని హనుమాన్‌జంక్షన్, కానుమోలు, కోడూరుపాడు, కొత్తపల్లి గ్రామాల్లో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. స్థానిక ఇందిరానగర్‌లోని రంగా విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి తదితరులు పాల్గొన్నారు.



కోడూరుపాడులో వంగవీటి రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బాపులపాడు మండలం కోడూరుపాడులో వైఎస్సార్ సీపీ నేత చందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు జరిగాయి. వైస్ ఎంపీపీ చందు రమాదేవి, మాజీ సర్పంచ్ గరికపాటి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చందుశివ పాల్గొన్నారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

నున్న గ్రామంలో..

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచి కాటూరి సరళ, ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రరెడ్డి, సొసైటీ డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, కాపు నాయకులు కొట్టే రవి, గోవిందు నాగబాబు తదితరులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తల్లి అదృశ్యంపై ఫిర్యాదు

మధురానగర్(విజయవాడసెంట్రల్): తల్లి అదృశ్యంపై ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపురం బుద్దంరాజు వీధికి చెందిన వల్లె అభిషేక్, తల్లి సంధ్య(50) తండ్రి రామకృష్ణ, భార్య, కుమారుడితో నివసిస్తున్నారు. అభిషేక్ భార్య రెండు నెలల గర్భిణి. ఈ విషయాన్ని సోమవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో అభిషేక్ తల్లి సంధ్యకు చెప్పారు. కోడలు తన మాట వినటం లేదంటూ సంధ్య పెద్దగా కేకలు వేసింది. అనంతరం ఎవరికీ చెప్పకుండా సంధ్య ఇంట్లోంచి వెళ్లిపోయారు. నగరంలో వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.